మతశాఖలలో ఏదియు పుట్టి యుండ లేదు. మతశాఖలన్నియు బైబిలును, దాని సిద్ధాంతములను విడిచి, వెళ్లుచున్న రోమనుకథోలిక్కు సంఘమును సరిదిద్దుటకు స్థాపించబడినవని గుర్తించవలెను. మతశాఖలన్నియు, వారి ఆరాధనలలోను, ప్రవర్తనలోను, ఏదో కొన్ని రోమను క్యాథలిక్కుల మతాచారములను కలిగియున్నవి. “పరలోకమందున్న నా తండ్రి నాటని ప్రతి మొక్కయు పెరికి వేయబడును” (మత్తయి 15:13). గనుక మొదటి శతాబ్ధపు క్రీస్తుసంఘమును పునరుద్ధరించవలెను.

**బి. ఆనందరావు**
క్రీస్తుసంఘము, గుడిపూడి
సెల్: 6301403850

# దేవుని విభజన రేఖ

## ( God's Dividing Line )

ఇశ్రాయేలీయులు ఒక విగ్రహమును చేసికొని దాని పూజించినప్పుడు దేవుడు వారిని శిక్షించారు (నిర్గమ 32). అందుకే మోషే “యెహోవా పక్షమున నున్నవారందరు నా యొద్దకు రండి అనగా లేవీయులందరు కూడివచ్చిరి (నిర్గమ 32:26). ఆ రోజు వారికి ఒక విభజన రేఖ ఆయెను.

దేవుడు తరుచు నీళ్లను విభజన రేఖగా వినియోగించారు. జలప్రళయము పురాతన ప్రజలకు, నూతన తరము వారికి ఒక విభజన రేఖ ఆయెను (ఆది.కా. 6:5-7, 17). లోకము దుష్టత్వముతో నిండియుండి నందున ఆ పాపపులోకమును దేవుడు నీటి ద్వారా నాశనము చేసారు (ఆది.కా. 6:17). గాని నోవహు యెహోవా దృష్టియందు కృప పొందిన వాడాయెను (ఆది.కా. 6:8). సంభవింపబోవు చున్న ప్రళయమును గూర్చి అతడెట్లు స్పందించాడో



గమనించుము (ఆది.కా. 6:22, 7:5). దేవుని ఆజ్ఞలకులోబడుట ద్వారా నోవహుకు కలిగిన పరిణామము లేమిటి? తీర్పు కొరకు అతడు సిద్ధపడకుండా యున్నవాడు కాదు (మత్తయి 24:37-39). అతడు దేవుని యందు భయము భక్తి కలిగిన వాడై తనను, తన యింటి వారిని రక్షించు కొనగల్గెను (హెబ్రీ 11:7).

### ఎర్ర సముద్రము :

బాని సత్వానికి, స్వాతంత్ర్యమునకు ఎర్రసముద్రము ఒక విభజన రేఖ ఆయెను (నిర్గమ 14:1-31). యోసేపు యొక్క జీవితకాలములో ఇశ్రాయేలీయులు ఐగుప్తులో సౌఖ్యాన్ని సంపదను అనుభవించారు. అయితే యోసేపును ఎరుగని ఫరో ఏలిక ఆయెను (నిర్గమ 1:8). అతడు ఇశ్రాయేలీయులను కఠినముగా బాధించాడు (నిర్గమ 1:9-14). వారికి కలిగిన కఠోరమైన పరిస్థితులను బట్టి ఇశ్రాయేలీయులు మొర్రపెట్టగా దేవుడు వారి ఆలాపనాలకించెను (నిర్గమ 2:23,24; 3:7). వారిని విమోచించిన తరువాత దేవుడు ఇశ్రాయేలీయులను పరీక్షించెను. ఒక విధంగా వారిని బోనులలో చిక్కుబడిన వారివలె వారికి కగుపడెను. గాని దేవుడు ఎర్రసముద్రమును రెండు పాయలుగా చీల్చెను. ఇశ్రాయేలీయులు ఆరిన నేలనునడిచి ఎర్ర సముద్రమును దాటి స్వాతంత్రులైరి.

అయితే ఎర్రసముద్రము దగ్గర యున్న విభజన రేఖ యేది? అది దేవుని యందు గల విశ్వాసముతో కూడిన విధేయతయే (హెబ్రీ 11:29). మరొక సారి విశ్వాసముతో కూడిన విధేయత వలన ఇశ్రాయేలీయులు బానిసత్వము నుండి స్వతంత్రులైరి.

### యొర్దాను నది :

నయమాను యొక్క కుష్ఠరోగముకు, దాని శుద్ధికి యొర్దాను నది ఒక విభజన రేఖ ఆయెను (2 రాజులు 5:1-14). నయమాను సిరియా దేశపు

గొప్ప సైన్యాధిపతి. అతడు దేవుని కృప వలన గొప్ప విజయము సాధించాడు. అతడు పరాక్రమము గలవాడు, ధైర్య శాలి. అయినను ఆరోగ్య విషయములో అతనికొక బలహీనత యున్నది. అతడు కుష్టరోగి (2 రాజులు 5:1). అతడు తన కుష్టరోగము నుండి శుద్ధి నొందాలంటే, నయమాను ఇశ్రాయేలు దేశములోని యొర్దాను నదిలో ఏడు మారులు మునగవలెను.

**మనము నేర్చుకొనదగినది**

దేవుని ఆజ్ఞలకు విశ్వాసముతో విధేయత చూపించాలని దేవుడు మన నుండి కోరుచున్నారు. పైన చెప్పిన మూడు ఉదాహరణలలోను విధేయత యే ప్రాముఖ్యమాయెను. నేడు కూడ నీరు ఒక విభజన రేఖ వలె యున్నది. బాప్తిస్మము పొందుట ద్వారా సువార్తకు లోబడి రక్షింపబడాలని నేడు దేవుడు కోరుచున్నారు (అపొ.కా. 2:38; 22:16).

నీ సంగతియేమి? నీవా విభజన రేఖను దాటవా? అయితే నీవనుభవిం చుటకు ఆశీర్వాదు లున్నవి (ఎఫెసీ 1:3). దేవునికి విధేయత చూపించుచు జీవించువారికి దేవుడు స్థలము సిద్ధ పరచియున్నారు.

– గస్ నికోలస్

**క్రీస్తు సంఘములు**

**సమర్పించు ఉచిత బైబిలు కోర్సులో చేరండి.**
**ఆ పాఠములను మీ యింటి వద్దనే పూరించి ఒక సర్టిఫికేట్‌ను, ఒక బైబిలును ఉచితముగా పొందండి.**
**ఈ రోజే మాకు వ్రాయండి :**

**SATYA VANI - CHURCH OF CHRIST**
**P.O.-BOX : 80, KAKINADA - 533 001. A.P.**